458) సామంతం

ప॥ నీసొమ్ము చెడకుండ నీవు చూచుకొనవయ్య । దాసుడ నే నింతే దైవమవు నీవు ॥

చ॥ లోకము లేలుదువట లోకములోపలినేను । పైకొని నీ వేలినట్టిబంటనేసుమ్మీ ।
ఆకడ నావు గొంటే నావు వెంట దూడయును । జోకల గొన్నట్టివారిసొమ్మే కాదా ॥

చ॥ చేరి నన్ను నీవే పుట్టించితివట నే జేసే- । మేరతో బుణ్యపాపాలు మీవేసుమ్మీ ।
ఆరుగ విత్తినవాడు ఆరుగలోపలికంది । ఆరితేరి పండితేను ఆతనిదేకాదా ॥

చ॥ శ్రీవేంకటేశ నీవు జీవాంతరాత్మవట । కావించి నాపాల గలవేసుమ్మీ ।
కైవసమై చందురుడు కలువలజాతికెల్ల । భావింప సర్వవిధబంధువేకాడా ॥